# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 51 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 13 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## టీచర్ కొట్టాడని హత్యలతో ప్రతీకారం

### ఆయన భార్య, పిల్లలను చంపిన విద్యార్థులు.. యూపీలో దారుణం

లక్నో, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం) బీజేపీ పాలిత ఉత్తర ప్రదేశ్‌లోని బాగ్‌పట్ జిల్లాలో ఆదివారం దారుణం జరిగింది. ఇద్దరు మైనర్లు టీచర్‌పై పగబట్టి, ఆయన భార్య, పిల్లలను కిరాతకంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గంగ్నౌలీలోని ఓ మసీదు ప్రాంగణంలో స్థానిక బాలలకు ముఫ్తి ఇబ్రహీం మతపరమైన విద్యను బోధిస్తూ ఉంటారు. ఆయన చేత దెబ్బలు తిన్న ఇద్దరు మైనర్లు ఆయనపై పగ పెంచుకున్నారు. వీరిద్దరూ ఓ సుత్తి, ఓ కత్తి తీసుకుని, ఆయన ఇంట్లో లేని సమయంలో, ఆయన భార్య ఇస్రానా, కుమార్తెలు సోఫియా (5), సుమైయా (2)లను దారుణంగా హత్య చేశారు. దీంతో స్థానికులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. నిందితులిద్దర్నీ పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు
# రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు



నల్గొండలో గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే
ఆయన వల్లే: సీఎం రేవంత్ రెడ్డి

తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం

24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి

దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ

ఆయన మృతికి సోనియా, ఖర్గే, రాహుల్ సంతాపం తెలిపారన్న సీఎం

సూర్యాపేట అక్టోబర్13 (నమస్తే ఉదయం)

తెలంగాణ దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన గౌరవం ప్రకటించారు. ఆయన సేవలను చిరస్థాయిగా నిలిపేలా ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టు'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు రానున్న 24 గంటల్లోనే అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేస్తామని స్పష్టం చేశారు.

సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం నిర్వహించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నల్గొండ గడ్డపై గోదావరి నీళ్లు ప్రవహిస్తున్నాయంటే అది కేవలం దామన్న ధైర్యం, పట్టుదల వల్లే సాధ్యమైంది. ఆయన ఒత్తిడితోనే నాటి ప్రభుత్వం ఎస్సారెస్పీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లింది" అని గుర్తుచేశారు. తుంగతుర్తి ప్రజల అభివృద్ధి కోసం ఆర్‌డీఆర్ నిస్వార్థంగా పనిచేశారని సీఎం కొనియాడారు.

దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, అధిష్ఠానం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారని తెలిపారు. సోనియా గాంధీ స్వయంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారని వెల్లడించారు.

ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని, ఇది దామోదర్ రెడ్డి ఆశయాలకు దక్కే నిజమైన నివాళి అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



## తెలంగాణలో
# బీసీల ఐక్య గళం

### 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జేఏసీ ఏర్పాటు... చైర్మన్‌గా ఆర్.కృష్ణయ్య

42 రిజర్వేషన్ల కోసం జేఏసీ ఏర్పాటు

ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపు

చట్టసభల్లో బిల్లు పెట్టేవరకు పోరాటం: కృష్ణయ్య

హైదరాబాద్, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం)

తెలంగాణలో వెనుకబడిన తరగతుల (బీసీ) హక్కుల సాధన ఉద్యమం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించడమే ఏకైక లక్ష్యంగా బీసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి 'తెలంగాణ బీసీ జేఏసీ' (జాయింట్ యాక్షన్ కమిటీ) ని ఏర్పాటు చేశాయి. ఈ ఐక్య కార్యాచరణ కమిటీకి చైర్మన్‌గా సీనియర్ నేత ఆర్. కృష్ణయ్య, వైస్ చైర్మన్‌గా వీజీ నారగోని ఏకగ్రీవంగా నియమితులయ్యారు. వీరితో పాటు మరో ఆరుగురు కీలక సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయనున్నట్లు

..మిగతా 2లో

# కారు కావాలో.. బుల్డోజర్ కావాలో తేల్చుకోండి

## జూబ్లీహిల్స్ ప్రజలకు కేటీఆర్ సూచన

హైదరాబాద్, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం)

జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా.. బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. హైదరాబాద్ షేక్‌పేట డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు చెర్క మహేశ్.. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారని.. రాష్ట్రంలో రెండేళ్లుగా అధికారంలో ఉన్నది ఎవరని ఆయన ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో బుద్ధి చెబితేనే కాంగ్రెస్ పార్టీకి సోయి వస్తదని అన్నారు. రెండేళ్లలో సంపాదించిన మొత్తం అవినీతి సొమ్మును జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఖర్చు పెడతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఓటుకు రూ.10 వేలు కూడా ఇస్తామంటారని తెలిపారు. బీజేపీ తెలంగాణకు పనికిరాని పార్టీ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటు వేస్తే మోరీలో వేసినట్లే అని అన్నారు.

హైదరాబాద్‌లో అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ మళ్లీ రావాల్సిందే అని కేటీఆర్ అన్నారు. అది జూబ్లీహిల్స్ నుంచి మొదలు కావాల్సిందే అన్నారు. అప్పుడే ఎన్నికల హామీల అమలులో చేసిన మోసంతో ప్రజలు కోపంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అర్థం చేసుకుంటుందన్నారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతేనే నెలకు రూ.4వేల పెన్షన్ వస్తుందని.. ఎన్నికలప్పుడు ..మిగతా 2లో




# నాపై కుట్రలు చేస్తున్నారు..

## మంత్రి వివేక్ సంచలన కామెంట్స్

నిజామాబాద్, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం)

నిజామాబాద్ పర్యటనలో మంత్రి వివేక్ వెంకటస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. కష్టపడి పనిచేస్తున్నా తనపై కుట్రల చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను రెచ్చగొట్టి విమర్శలు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి లక్ష్మణ్ తనపై ఎందుకు విమర్శలు చేస్తున్నారో అర్థంకావడం లేదన్నారు. మంత్రి లక్ష్మణ్ వస్తే తాను వెళ్లిపోతున్నాననడం పచ్చి అబద్ధమని చెప్పారు. తనది మాల జాతి అని మంత్రి లక్ష్మణ్ విమర్శిస్తున్నారని,



రాజకీయాల్లో లక్ష్మణ్ను ప్రోత్సహించింది కాకానే అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు మంత్రి వివేక్ . జూబ్లీహిల్స్లో పార్టీ గెలిస్తే తనకు మంచిపేరు వస్తుందని విమర్శలు చేసున్నారా అని వివేక్ ప్రశ్నించారు. తనకు మంత్రి పదవిపై మోజు లేదని, తన మీద ఎందుకు ఇంత ఈర్ష్య.. తాను అందరితో కలిసి కట్టుగా ఉంటానని అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం.. విమర్శలను పట్టించుకోను.. అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు మంత్రి వివేక్. మాలల ఐక్య సదస్సులో మంత్రి వివేక్ ఈ కామెంట్స్ చేశారు. ఈ కామెంట్స్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి.

## అవసరమైతే పోరాటానికి వెనుకాడం

### ట్రంప్ టారిఫ్స్‌పై చైనా కామెంట్

న్యూఢిల్లీ, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం)

చైనా దిగుమతులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంపై చైనా స్పందించింది. సుంకాల విషయంలో అగ్రరాజ్యం ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తోందని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ దుయ్యబట్టింది. ట్రంప్ తీసుకుంటున్న ఈ చర్యలు తమ దేశ ప్రయోజనాలకు తీవ్ర హాని కలిగిస్తాయని చైనా ఆందోళన వ్యక్తం చేసింది. సాధారణంగా తాము ఎవరితోనూ ఘర్షణలకు దిగమని, అవసరం వస్తే మాత్రం



పోరాడటానికి వెనకాడమని స్పష్టంచేసింది. మాపై చర్యలకు ప్రతి చర్యలు కూడా ..మిగతా 2లో

# రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం..

### ఈటల, సంజయ్ ఎక్కడ దాక్కున్నారు?'

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం)

యూపీఏ హయంలో చారిత్రాత్మక చట్టాలు అమల్లోకి వచ్చాయని చెప్పుకొచ్చారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఇదే సమయంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్టు తెలిపారు. బీజేపీ.. బీసీ వ్యతిరేక పార్టీ.. బీజేపీకి బీఆర్ఎస్ తోడైంది అంటూ ఘాటు విమర్శలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ..'రేపు ఢిల్లీకి వెళ్తాం. సుప్రీంకోర్టు తలుపు తడుతాం. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలకు మేం భయపడం. బీసీ రిజర్వేషన్ల పెంపుపై మా చిత్తశుద్ధి ప్రజలకు తెలుసు. బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టుకు వెళ్తాం. బీసీ రిజర్వేషన్ల పెంపుపై వెనక్కి తగ్గేది లేదు. బిల్లులు గవర్నర్ దగ్గర పెండింగులో ఉన్నాయి. ప్రధాని దగ్గరికి వెళ్ళి బీజేపీ నాయకులు ఎందుకు అడగడం లేదు?. బీసీ



సంఘాలు బంద్‌కి పిలుపునిస్తే మద్దతు ఇస్తాం. బీసీ సంఘాలు ధర్నా చేసినప్పుడు ఈటల, సంజయ్ ఎక్కడ దాక్కున్నారు?. బీజేపీ నరనరాన బీసీ వ్యతిరేక పార్టీ. బీజేపీకి బీఆర్ఎస్ తోడైంది అంటూ విమర్శలు చేశారు.

**అలాగే, ఆర్టీఐపై కీలక వ్యాఖ్యలు..**

నేటితో ఆర్టీఐ చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్ళు అయిన సందర్భంగా స్పందిస్తూ.. మన్మోహన్ సింగ్ ..మిగతా 2లో



## హైకోర్టులో వాదనలు వినిపించడంలో విఫలం: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం)

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు విని పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. "కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఉన్నంత మాత్రాన రిజ ర్వేషన్ల విషయంలో ఏం చేయగలడు. సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా రాష్ట్రపతి కూడా ఏం చేయలేరు. మహారాష్ట్రలో మా ప్రభుత్వమే ఉన్న ప్పటికీ ఏం చేయలేకపోయాం. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా అక్కడ.. బీసీ రిజర్వేషన్లకు వ్యతి రేకంగా తీర్పు వచ్చింది. ..మిగతా 2లో

# జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుంది

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం) రాబోయే జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గణ విజయం సాధిస్తుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోష్యం చెప్పారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోగల వెంకటరావు నగర్ కమ్యూనిటీ హాల్లో నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ తో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ చేసిన మంచి పనులను అలాగే నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని రాబోయే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించే దిశగా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా శాంతియుతంగా తిప్పికొట్టేటట్టు అభివృద్ధితోనే సమాధానం చెప్పాలని, ఎక్కడా కూడా వ్యక్తి గత విమర్శలకు పోకుండా ముందుకు వెళ్లాలని సూచనలు చేశారు.





అల్వాల్ ఆరోగ్య కేంద్రంలో పోలియో డ్రాప్స్ వేస్తున్న శాంతి శ్రీనివాస్ రెడ్డి

# పోలియో రహిత దేశంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి అమోఘం

## కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మల్కాజిగిరి నియోజకవర్గం) అక్టోబర్ 12 (నమస్తే ఉదయం) అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పోలియో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-5 ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కాలనీవాసులకు సూచించారు. పోలియో రహిత దేశంగా మార్చేందుకు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎంతో విస్తృతంగా పల్స్ పోలియో కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులకు జీవితాంతం ఆరోగ్యాన్ని అందించ గలుగుతున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి శ్రీకాంత్, సుప్రియ, జగన్, అరుణ, మారియ నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్

# దొంగ ఓట్లను అరికట్టేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి:

## డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మల్కాజిగిరి నియోజకవర్గం) అక్టోబర్ 12 (నమస్తే ఉదయం) అల్వాల్‌లోని మైనంపల్లి హనుమంతరావు నివాసంలో ఆదివారం 134, వ డివిజన్ అల్వాల్, 135 వ డివిజన్ వెంకటాపురం అధ్యక్షులు ఉదయ్ కుమార్, భాస్కర్ ల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగ ఓట్ల నివారణకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ఓటు చోరీపై సంతకాల సేకరణ ఉద్యమము ప్రజలలోకి తీసుకువెళ్తామన్నారు. అందులో భాగంగానే ఇంటింటికి తిరుగుతూ ఓట్ల దొంగతనాన్ని ఆపాలని అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యంపై ఆధారపడి ఉన్నందున ఇంటింటికి తిరుగుతూ వారి అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. ఒక మనిషి ఒకటే ఓటు వేసే విధంగా ఓటర్ జాబితాలో సరిచూసుకోవాలి, తప్పులను సరిచేసి ఫోటోలతో సహా బహిరంగంగా విడుదల చేయాలని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. బూతులవారీగా ఇంటింటికి పోయి ఈ నెలాఖరు వరకు ఓటు చోరీపై సంతకాల సేకరణ ముగించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, సిఎల్ యాదగిరి, రాజసింహారెడ్డి, సూర్య కిరణ్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ, వీనస్ మేరీ, బబిత, పద్మ, గాయత్రి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ ప్రాంతాలలో మంచినీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్, అక్టోబర్ 12(నమస్తే ఉదయం) జలమండలి ఆధ్వర్యంలో సరఫరా అవుతున్న మంచినీటి సరఫరా లో వివిధ మరమ్మత్ ల నిమిత్తం కొన్ని ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు. కోదండాపూర్ నుంచి గొడకొండ్ల వరకు ఉన్న హైదరాబాద్ మహానగరానికి మంచినీటిని సరఫరా చేస్తున్న కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ (కేడీడబ్ల్యూఎస్పీ) ఫేజ్- 3, పంపింగ్ మెయిన్ కి సంబంధించి 2375 ఎంఎం డయా పైప్‌లైన్‌పై భారీ నీటి లీకేజీని అరికట్టడానికి గానూ, ఎయిర్ వాల్వ్, గేట్ వాల్వ్, పనిచేయని వాల్వ్‌లను మార్చడం వంటి మరమ్మత్తు పనులను చేపట్టనున్నారు. 13వ తేదీ సోమవారం ఉదయం 6 గంటల నుండి 14 వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు మొత్తం 36 గంటల పాటు ఈ పనులు కొనసాగుతాయి. అందుకోసం ఈ 36 గంటల వరకు కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్ - 3 రింగ్ మెయిన్ - 1 కింద ఉన్న రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:**

గచ్చిబౌలి, కొండాపూర్, మాధాపూర్, అయ్యప్ప సొసైటీ, కావూరి హిల్స్.

ప్రశాసన్ నగర్, ఫిల్మ్‌నగర్, జూబ్లీ హిల్స్, తట్టి ఖానా, భోజగుట్ట, షేక్‌పేట్, హకీంపేట్, కర్వాన్, మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, గోల్కొండ, లంగర్ హౌస్. దుర్గా నగర్, బుద్వేల్, సులేమాన్ నగర్, గోల్డెన్ హైట్స్, 9 నంబర్, కిస్మత్‌పూర్, గంధంగూడ, బండ్లగూడ, శాస్త్రిపురం, అల్లబండ, మధుబన్, ధర్మసాయి (శంషాబాద్).

సాహెబ్‌నగర్, ఆటోనగర్, సరూర్‌నగర్, వాసవి నగర్, నాగోల్, ఎన్‌టీఆర్ నగర్, వనస్థలిపురం, దేవేందర్ నగర్, ఉప్పల్.స్నేహపురి, భారతనగర్, రాంపల్లి, బోడుప్పల్, చెంగిచెర్ల, మానిక్ చంద్, మల్లికార్జున నగర్, పీర్జాదిగూడ, పెద్దఅంబర్‌పేట్.

నీటి సరఫరాలో అంతరాయం కలగనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

# కారు కావాలో.. బుల్డోజర్ కావాలో తేల్చుకోండి

మొదటి పేజీ తరువాయి...



ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయని స్పష్టం చేశారు. అదే కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే.. ప్రజలను.. ఎంత మోసం చేసినా ప్రజలు ఏమీ అనరనే ధీమాలోకి వెళ్లిపోతారని తెలిపారు.

ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. అన్ని అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని విమర్శించారు. ఈ రెండేళ్లుగా ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేకపోయిందని మండిపడ్డారు. ఒక్క ఇల్లు కట్టలేదు.. ఒక్క ఇటుక పెట్టలేదు.. కానీ 2.30లక్షల అప్పు మాత్రం చేసిందన్నారు. గరీబోళ్ల ఇండ్లు ఎక్కడుంటే అక్కడికి బుల్డోజర్లు పంపించి, హైదరాబాద్‌లో ఇళ్లు కూలగొట్టిస్తున్నాడని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలా, బుల్డోజర్ కావాలా నిర్ణయించుకోవాలని సూచించారు. కోర్టులు, చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఇవేవీ చూడకుండా పేదవాళ్ళ ఇండ్లపైన బుల్డోజర్లను రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నడిపిస్తున్నదని మండిపడ్డారు. అన్నీ తెలిసి కూడా బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన చట్టం అసెంబ్లీలో చేస్తే చెల్లదని తెలుసన్నారు. ఇచ్చిన జీవోను కోర్టు కొట్టేస్తుందని కూడా తెలిసి మరీ బీసీ రిజర్వేషన్ల పేరుతో నాటకాలు ఆడి మోసం చేశాడని ఆరోపించారు. అజారుద్దీన్‌కు ఇస్తామని చెప్పిన ఎమ్మెల్సీ కూడా ఆయనకు రాదని తెలుసు, కానీ ఆయనను కూడా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ముస్లింలకు ఇస్తామని చెప్పిన స్మశానం విషయంలో కూడా మోసం చేశారని తెలిపారు.

తెలిసి మరీ ప్రజలను మోసం చేయడమే రేవంత్ రెడ్డి నైజమని అన్నారు. ఆయన నిజాయితీగా చెబుతూ మరీ మోసం చేస్తున్నాడని తెలిపారు. ఆయన గతంలోనే 'మోసం చేసే వాళ్లనే ప్రజలు నమ్ముతారు' అని రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పిండన్నారు. రెండు సంవత్సరాల్లో ఒక్కటంటే ఒక్క పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన రెండు సంవత్సరాలు కేవలం కేసీఆర్ నామం జపం చేసి కాలం గడిపేసిండన్నారు.



చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ ఛైర్మన్ గాంధీ.

# పోలియో రహిత సమాజం కోసం రెండు చుక్కలు వేయించండి

## పిఏసీ ఛైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ

శేరిలింగంపల్లి: అక్టోబర్ 12, (నమస్తే ఉదయం) పోలియో రహిత సమాజం కోసం చుక్కలు వ్యాక్సిన్ పిల్లలకు వేయించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హాఫీజ్ పేట డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు గాంధీ వేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు చాలని, పోలియో చుక్కలు చిన్నారుల ఆరోగ్యకర భవిష్యత్తుకిచ్చే భరోసా ఇస్తాయని తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించి కోరారు. అదేవిధంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర నుండి 5 సంవత్సరాల వయసు వరకు పోలియోచుక్కలు వేయించాలని చెప్పారు. పోలియో రహిత సమాజం కోసం అందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, కాంగ్రెస్ నాయకులు కావూరి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్కు చేసిన బైక్ మాయం




బుద్వేల్, అక్టోబరు 12 (నమస్తే ఉదయం) : ఇంటి ముందు పార్కు చేసిన బైక్ చోరీకి గురైంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బుద్వేల్ హనుమాన్ దేవాలయం సమీపంలో నివాసం ఉండే ఎండీ మసూద్ అలీ ఈ నెల 8వ తేదీన తన మోటారు సైకిల్ టీజీ13ఎ 3209 ను హనుమాన్ దేవాలయం సమీపంలో పార్కు చేశాడు. తిరిగి గంట సమయం తర్వాత బయటకు వచ్చి చూడగా తన ద్విచక్ర వాహనం కనిపంచలేదు. దీంతో ఆయన రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించాడు.

# తెలంగాణలో బీసీల ఐక్య గళం

మొదటి పేజీ తరువాయి...

ప్రకటించారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు ఏ కారణంతో స్టే ఇచ్చిందో స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రకటన వెలువడ్డాక స్టే ఇవ్వడం సరికాదని అభిప్రాయపడ్డారు. బీసీలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా ఈ నెల 18న రాష్ట్రవ్యాప్త బంద్‌కు ఆయన పిలుపునిచ్చారు. "గత 76 ఏళ్లుగా బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ఇప్పుడు దానికి అవమానం కూడా తోడైంది. మా హక్కుల కోసం చట్టసభల్లో బిల్లు ప్రవేశపెట్టే వరకు ఈ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదు" అని ఆర్. కృష్ణయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యమం బలంగా జరిగితే కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి పెరుగుతుందని ఆయన అన్నారు. బీసీ సమాజం ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

మొదటి పేజీ తరువాయి...

నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం, సోనియా గాంధీ దూరదృష్టి నాయకత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12న అమలులోకి వచ్చింది. దేశ చరిత్రలో ఆర్టీఐ చారిత్రాత్మక నిర్ణయం. ప్రజలకి వాస్తవాలను తెలుసుకోవడానికి మహత్తర అవకాశం ఆర్టీఐ ద్వారా కల్పించారు. ప్రజలకు ఆర్టీఐ జీవన రేఖగా మారింది. ఈ చట్టం ప్రజలకు ప్రభుత్వ విభాగాల సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చి పాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాన్ని తీసుకొచ్చింది. 2014 నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్టీఐకి తూట్లు పొడుస్తోంది. 2019 సవరణలతో సమాచారం కమిషన్ల స్వతంత్రతను బలహీనపరిచాయి. కమిషనర్ల పదవీకాలం (5 సంవత్సరాలు) , సేవా షరతులను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించేలా మార్పులు జరిగాయి. స్వయం ప్రతిపత్తితో నిర్వహించే ఆర్టీఐ కమిషనర్లు కేంద్రం ఒత్తిడిలకు తల్లోగే పరిస్థితి ఏర్పడింది. కేంద్ర సమాచారం కమిషన్ ప్రస్తుతం 11 పోస్టులకు బదులుగా కేవలం ఇద్దరు కమిషనర్లతోనే పనిచేస్తోంది. 2025 సెప్టెంబర్ తర్వాత చీఫ్ కమిషనర్ పదవి కూడా ఖాళీగా ఉంటుంది. ఇంతకంటే దుర్మార్గం లేదు. కేంద్రంలోని ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వ అవినీతిని బహిర్గతం చేసే వ్యక్తులు రక్షణ లేకుండా దాడులు, వేధింపులకు గురవుతున్నారు. 2019 సవరణలను రద్దు చేసి కమిషన్ల స్వతంత్రతను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర కమిషన్లలో ఖాళీలను తక్షణమే పారదర్శకంగా భర్తీ చేయాలి. కమిషన్ల పనితీరుపై నిర్దిష్ట ప్రమాణాలు, ప్రజా నివేదికలు తప్పనిసరి చేయాలి' అని డిమాండ్ చేశారు.

# అవసరమైతే పోరాటానికి వెనుకాడం

మొదటి పేజీ తరువాయి...

ఉంటాయని తెలిపింది. ట్రంప్ ఏకపక్షంగా తీసుకుంటున్న నిర్ణయాలు ఇరుదేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నది. అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంపై ట్రంప్ ఇటీవల ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ సుంకాలు విధిస్తానంటూ హెచ్చరికలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీని రద్దు చేసుకుంటానంటూ బెదిరింపులకు దిగారు. ఈ క్రమంలోనే చైనా దిగుమతులపై అదనంగా మరో 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. నవంబర్ 1 నుంచి ఇవి అమలులోకి వస్తాయని తెలిపారు. చైనా తీసుకునే చర్యలను బట్టి తదుపరి చర్యలు ఉంటాయన్నారు. గతంలోనూ అమెరికా-చైనాల మధ్య వాణిజ్యయుద్ధం జరిగింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరిగిన వాణిజ్య వివాదం తగ్గించే లక్ష్యంగా ఇరుదేశాల మధ్య చర్చలు కూడా జరిగాయి. ఈ విధంగా ట్రేడ్ డీల్‌కు ఇరుదేశాలు అంగీకరించినప్పటికీ అది కొలిక్కి రాలేదు. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి.

# సన్న బియ్యం @28

## కర్ణాటకకు తరలిపోతున్న రేషన్ బియ్యం


నాణ్యత లేని రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(నమస్తే ఉదయం) ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే సన్న బియ్యం సైతం పక్కదారి పడుతోంది. గతంలో దొడ్డు బియ్యం చాలామంది వినియోగించుకోకుండా అమ్ముకోవడం, మిల్లర్లు రీసైక్లింగ్ చేయడం వంటి అక్రమాలు జరిగేవి. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేపట్టింది. రేషన్ షాపులలో లబ్దిదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం అన్నం వండితే ముద్దగా మారుతుండటంతో లబ్ధిదారులు పెదవి విరుస్తున్నారు. దీంతో సన్నబియ్యాని తినేందుకంటే అమ్ముకునేందుకే ప్రజలు మొగ్గు చూపుతున్నారు.. దీంతో అక్రమార్కులకు వరంగా మారింది. పట్టణాలో, గ్రామాల్లోని దళారులు లబ్ధిదారుల నుంచి గుట్టుగా కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలోని పలు గ్రామాల్లో ఈ రేషన్ బియ్యంను సేకరించేందుకు రేషన్ మాఫియా ఎక్కడికక్కడ బియ్యం నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్యంగా రేషన్ మాఫియాకు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రమైన గద్వాల పట్టణంతో పాటు మల్దకల్, అయిజ, గట్టు,ధరూర్ , కేటిదొడ్డి తదితర ప్రాంతాలు అడ్డగా మారాయనే ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడి నుంచి గమ్యస్థానానికి చేరేలా ప్రణాళికలు రూపొందించడంలో అక్రమార్కులకు అందె వేసిన చేయిగా కితాబు ఉంది. ప్రతి రోజు క్వింటాళ్ల కొద్దీ రేషన్ బియ్యం అక్రమార్కులు జిల్లా సరిహద్దులోని కర్ణాటక రాష్ట్రంలోని పలు రైస్ మిల్లులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. లబ్ధిదారుడి నుంచి రూ.14కు కొనుగోలు చేస్తూ బ్లాక్ మార్కెట్లో రూ.25నుంచి రూ.30వరకు విక్రయిస్తూ ప్రతినెల లక్షలలో ఆర్జిస్తున్నారు. నిత్యం గట్టు, కేటిదొడ్డి మండలాల సరిహద్దు చెక్ పోస్టుల మీదుగా పదుల సంఖ్యలో వాహనాల ద్వారా ఈ అక్రమ రవాణ సాగుతున్న సివిల్ సప్లయ్ అధికారులు, పోలీసులు తనిఖీలు నిర్వహించకపోవడం గమన్హరం.

**ఇంటింటికి తిరుగుతూ....**

జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభంకావడంతో దళారులు పట్టణాలతో పాటు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ బియ్యం సేకరిస్తున్నారు. గతంలో దొడ్డు బియ్యం కిలో రూ.8 నుంచి రూ.10 వరకు చెల్లించి కొనుగోలు చేశారు. ప్రస్తుతం సన్నబియ్యం రూ .18 నుంచి రూ.20 వరకు చెల్లించి దళారులు కొనుగోలు చేస్తున్నారు. లబ్ధిదారులతో వ్యాపారులు బేరసారాలు ఆడుతూ కొనుగోల్లు సాగిసున్నారు. సన్న బియ్యం సేకరించే వారిపై టాస్క్‌ఫోర్స్, పోలీసుల పర్యవేక్షణ లేకపోవడంతో దళారులు రెచ్చిపోతున్నారు.

**డీలర్లు గప్‌చుప్‌గా..**

జిల్లాలో కొందరు రేషన్ డీలర్లు సన్న బియ్యం వ్యాపారం గప్‌చుప్‌గా నడిపిస్తున్నారని తెలుస్తోంది. కార్డుదారులు వేలిముద్ర వేస్తే బియ్యంకు బదులుగా నగదు బదిలీ చేశారని ఆరోపణలు ఉన్నాయి. రేషన్ డీలర్లు వేలిముద్ర వేసిన లబ్ధిదారులకు కిలో రూ .14 వరకు చెల్లిస్తున్నారు. ఇలారేషన్ షాపుల నుంచి సేకరించిన.సన్న బియ్యం కూడా మళ్లీ పొరుగు రాష్ట్రాలకు రవాణా చేసి సొమ్ముచేసుకుంటున్నారు.

**జిల్లాను పంచుకున్న అక్రమార్కులు**

రేషన్ బియ్యం అక్రమ రవాణాదారులు జిల్లాను ఏరియాలు, మండలాలుగా పంచుకొని అక్రమ వ్యాపారం గుట్ట చప్పుడు సాగిస్తున్నారు. ఒకరి ఏరియాలోకి మరొక వ్యాపారి పోకండా ఒప్పందం చేసుకున్నట్లు, ఒక వేళ వారి అడ్డాలోకి కొత్త వ్యక్తి వస్తే పోలీసులకు సమాచారం అందించి రేషన్ బియ్యం పట్టిస్తున్నట్లు తెలుస్తోంది.

**మా దృష్టికి రాలేదు**

బియ్యం అక్రమ రవాణా విషయం మా దృష్టికి రాలేదు. పూర్తి వివరాలు సేకరించి పర్యవేక్షణ పెంచి నియంత్రణకు చర్య లు చేపడతాం. రేషన్ బియ్యం అక్రమంగా తరలుతున్నా, కొనుగోలు చేస్తున్నట్లు తెలిసినా సమాచారం ఇస్తే.. చర్యలు తీసుకుంటాం:

**లక్ష్మీనారాయణ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)**



## డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న వారితో నేడు ముఖ ముఖి చర్చ

### జిల్లాలోని సివిల్ సర్వీస్ సంఘాల ప్రతినిధులతో, సోషల్ కమ్యూనిటీ సంఘాల ప్రతినిధులు చర్చ

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(నమస్తే ఉదయం): సంఘటన్ సృజన్ అభియాన్ %-% తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా, జనగామ జిల్లాలో పార్టీ బలోపేతం మరియు ప్రజా నాయకత్వ ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. ఈ క్రమంలో భాగంగా నేడు (సోమవారం) ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు, ఉషోదయ కన్వెన్షన్, సిద్దిపేట్ రోడ్, పసరమడ్ల స్టేజ్ లో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఎం.డి. అవేజ్, శ్రీకాంత్ యాదవ్ జిల్లా లోని సివిల్ సర్వీస్ సంఘాల ప్రతినిధులతో, సోషల్ కమ్యూనిటీ సంఘాల ప్రతినిధులు మరియు జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తులు చేసుకునే వారితో ముఖ ముఖి చర్చ ఉంటుందని డీసీసీ జనగామ జిల్లా కమిటీ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని సివిల్ సొసైటీ సంస్థలు, సామాజిక వర్గాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు.



## సొంత పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్

కేటిదొడ్డి, అక్టోబర్ 12(నమస్తే ఉదయం)గ్రామంలోని చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేందుకు ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ట్రాక్టర్‌ను మంజూరు చేసింది. గత కొన్నేళ్లుగా గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ల పర్యవేక్షణ కరువైంది. ఈ ట్రాక్టర్‌ను గ్రామానికి చెందిన నాయకులు ఉపయోగించుకోవడంతో ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.కేటిదొడ్డి మండలం ఉమిత్యాల తండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను వ్యక్తిగత అవసరాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ సెక్రటరీ అనుమతులు లేకుండానే ట్రాక్టర్ ద్వారా అక్రమంగా మట్టి తరలింపుకోసం వినియోగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మట్టి తరలింపునలు ఎలాంటి అనుమతులు తీసుకోకపోవడం కొసమెరుపు.


జనగామ సబ్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఖైదీ ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన మల్లేష్


డీసీపీ ఆఫీస్ ముందు ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు

## జనగామ సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ ఆత్మహత్య

### జైలు అధికారుల నిర్లక్ష్యమే తన భర్త మృతికి కారణం అంటూ జనగామ సబ్ జైలు ముందు మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్థుల ఆందోళన

### మృతిని భార్య వారాల హైమ పిర్యాదు మేరకు కేసు నమోదు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం) : జనగామ సబ్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఖైదీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం జరిగింది. పోలీసులు, స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన వారాల మల్లేష్ ఒక కేసులో రిమాండ్ ఖైదీగా శిక్ష అనుభవిస్తూ శనివారం సబ్ జైలులో బ్లీచింగ్ ఫౌడర్ తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడని, విషయాన్ని గమనించిన సబ్ జైలు అధికారులు గుట్టు చప్పుడు కాకుండా చికిత్స కోసం జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మల్లేష్ పరిస్థితి విషమంగా ఉ ఒడడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారని తెలిసింది. చికిత్స పొందుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మల్లేష్ శనివారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. జైలు అధికారుల నిర్లక్ష్యమే తన భర్త మృతికి కారణం అంటూ జనగామ సబ్ జైలు ముందు మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్థుల ఆందోళన చేశారు. అనంతరం జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ కు మృతిని భార్య వారాల హైమ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొయ్యడ ఉదయ్ కుమార్‌ను అభినందించిన వివిధ శాఖల అధికారులు


కొయ్యడ ఉదయ్ కుమార్ ను అభినందిస్తున్న వివిధ శాఖల అధికారులు

జనగామ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(నమస్తే ఉదయం): జిల్లా లోని రఘునాథపల్లి మండల కేంద్రంనికి చెందిన కొయ్యడ లక్ష్మీ ప్రభాకర్ పెద్ద కుమారుడు ఉదయ్ కుమార్ గత నెల వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో విజయం సాధించి పిర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ గా విధుల్లో చేరగా ఆదివారం మండలంలోని నిడిగొండ గ్రామంలో గల సిఎస్ఆర్ వెంచర్ లోని వారి స్వగృహంలో ఉదయ్ కుమార్ ను అభినందించుటకు వివిధ శాఖలకు చెందిన అధికారులు, వచ్చి శాలువా కప్పి సన్మానించారు. అభినందనలు తెలిపిన వారిలో విద్యుత్ శాఖ కరీంనగర్ డి ఇ.కంచనపల్లి ఉపేందర్,ఎం జి ఎం డాక్టర్ సిన్నపల్లి విజయ్ కుమార్, ఇరిగేషన్ ఏఇ.కాత లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ మల్లేష్ మాదిగ, రంగు శ్రీనివాస్, దున్నపోతుల రాజు, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నరు

# మిడ్కో సాహిత్యం ఆదివాసీ జీవితాల ప్రతిబింబం

### రేణుక మల్లె పూవు నుంచి మోదుగు పూవుగా మారింది

### మహిళా లోకానికి రేణుక గర్వకారణం

### సాహిత్య సమగ్ర ఆవిష్కరణ సభలో వక్తలు



మిడ్కో సాహిత్య సమగ్ర ఆవిష్కరణ సభలో మాట్లాడుతున్న దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ కన్వీనర్ అస్నాల శ్రీనివాస్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12(నమస్తే ఉదయం): కడవెండి ముద్దు బిడ్డ భారత విప్లవ ఉద్యమ చరిత్రలో చెరిగిపోని ముద్ర వేసిన రచయిత్రి గుమ్మడవెల్లి రేణుక (మిడ్కో) సాహిత్యం సమాజంలో సజీవంగా నిలుస్తుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం హరిత కాకతీయ హొటల్‌లో దొడ్డి కొమరయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిడ్కో సమగ్ర సాహిత్య ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిడ్కో తల్లి జయమ్మ తన కూతురు పట్ల గర్వం వ్యక్తం చేశారు. రేణుక పుట్టడం తనకు ఎన్నో జన్మల పుణ్యఫలం అని ఆమె భావోద్వేగంతో పేర్కొన్నారు. మిడ్కో మరణించలేదని, ఆమె రచనల ద్వారా ఎప్పటికీ బతికే ఉంటుందని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం ఆమె రచనల్లో ప్రస్తావించిన సమస్యలను గుర్తించాలని, మేధావులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన రేణుక మహిళల సమస్యలను తన కథల్లో ప్రతిబింబించిందని, ఆ కథలను మహిళలతోపాటు పురుషులు కూడా చదివి ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. దొడ్డి దొమ్మరయ్య ఫౌండేషన్ సలహాదారుడు నరసింహులు మాట్లాడుతూ, మిడ్కో వలస కూలీలపై చేసిన అధ్యయనం "విముక్తి బాటలో" అత్యంత విలువైన పరిశోధనాత్మక రచనగా నిలిచిందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఆ పుస్తకం చదివితే కొమురం భీం, హైమన్ డార్ఫ్ నివేదికలు గుర్తుకు వస్తాయని చెప్పారు. నాడు ఉన్న పరిస్థితులు ఇప్పటికీ పెద్దగా మారలేదని ఆయన అభిప్రాయపడ్డారు. వలస జీవుల దుఃఖం, వారి జీవితంలోని చేదు అనుభవాలు మిడ్కో రచనలో స్పష్టంగా కనిపిస్తాయని పేర్కొన్నారు. వలసలు ఎందుకు పెరుగుతున్నాయనే అంశాన్ని ఆమె సమగ్రంగా వివరించిందని అన్నారు. 1947లో దేశ స్వాతంత్ర్య సమయానికి 9 శాతం జనాభా ఉన్న ఆది వాసులు ప్రస్తుతం 40 శాతం భూమిని కోల్పోయారని వివరించారు. ఈ పరిస్థితులకు ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ కారణాలే కారణమని చెప్పారు. వ్యవసాయ, అటవీ ఉత్పత్తులు తగ్గిపోవడం వలసలకు దారితీస్తోందని ఆయన పేర్కొన్నారు. కేవలం అవసరాల కోసమే కాకుండా, ఇప్పుడు సెల్‌ఫోన్లు, మోటార్ సైకిళ్ల వంటి వస్తువులు కొనడానికి కూడా ఆదివాసీలు వలస వెళ్తున్నారని చెప్పారు. నిర్బంధం పెరిగినా వలసలు తగ్గడం లేదని ఆయన అన్నారు. ఆదివాసుల ఆహార అలవాట్లు, వారు అనుభవిస్తున్న కష్టాలు ఆమె సాహిత్యంలో అత్యంత సున్నితంగా ప్రతిబింబించాయని పేర్కొన్నారు. మిడ్కో రచించిన ఈ నివేదికను ప్రభుత్వం, మేధావులు కలసి సమగ్రంగా పరిశీలించి, అందులో ప్రస్తావించిన సమస్యలను నిర్మూలించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.మిడ్కో రచనలను సమీకరించిన రవీందర్ ఆమె కథలు భావోద్వేగాల సారాంశమని పేర్కొన్నారు. ఆమె 13 సంవత్సరాల అనుభవం సాహిత్యంలో ప్రతిబింబించి, మన జీవితాన్ని మన చేతుల్లోకి తీసుకునే ధైర్యాన్ని నేర్పిందని అభిప్రాయపడ్డారు. మిడ్కో కేవలం కల్పన వరకే ఆగి పోలేదని.. ఉన్నత స్థాయిలో వ్యక్తీకరించారన్నారు. మన జీవితాన్ని మన చేతుల్లోకి తీసుకోగలగాలన్న ఆకాంక్షను మిడ్కో వెలిబుచ్చారన్నారు. మన చుట్టూ జరిగే ప్రతి చిన్న మార్పును గమనించాలని.. దానిపై స్పందించాలన్నారు.దండకారణ్య ఉద్యమ నిర్మాత లంక పాపిరెడ్డి మాట్లాడుతూ.. మిడ్కో సమాజాన్ని అనేక కోణాల్లో విశ్లేషించిందని చెప్పారు. ఆమె రచనల్లో బస్తార్ ప్రాంతంలోని అఘాయిత్యాలు, ఆదివాసీల సంస్కృతి విచ్ఛిన్నం, మహిళల కష్టాలు సున్నితంగా ప్రతిబింబించాయని పేర్కొన్నారు. బాహ్య ప్రపంచానికి తెలియనివి ఆదివాసుల పుట్టుక , చావులు.. వారి కల్చర్ ను.. బయటి సమాజం ప్రభావంతో ఏ విధంగా మార్పులు చెందాయో ధైర్యంగా వివరించిన ధీరురాలు అన్నారు. ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధమని పాలకవర్గం భావిస్తుందని.. కానీ అది పాలకులకే మాత్రమేనని.. ప్రజలకు కాదు అన్నారు. కేంద్రం వివిధ బలాలను ప్రయోగించిందని.. మిగిలింది సైన్యమేనని అన్నారు. ఇన్ని ప్రయోగించినప్పటికీ, ప్రజల ఆశలు మాత్రం సజీవంగానే ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో సైద్ధాంతిక సమస్యలు వస్తే రావొచ్చని.. ఇది అవకాశ వాదుల సంక్షోభం మాత్రమేనని అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకురాలు రమక్క మాట్లాడుతూ.. రేణుక ఉద్యమంలో నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తిగా పేర్కొంది. ఆమె చదువుకుంటూనే ఆదివాసులకు అక్షరజ్ఞానం అందిస్తూ, సాయుధ పోరాటంలో భాగస్వామ్యురాలిగా నిలిచిందని వివరించారు. సంపద వికేంద్రీకరణ జరగకపోతే ఫాసిజం పెరుగుతుందని ఆమె చెప్పిన అంశాలను గుర్తుచేశారు.డీకే ఫౌండేషన్ కన్వీనర్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మిడ్కో రచనలను సమాజానికి దారి చూపే దీపస్తంభంగా పేర్కొన్నారు. ఆమె మల్లె పూవు నుంచి మోదుగు పూవుగా మారిందనే విషయాన్ని ప్రస్తావించారు. ఆమె సాహిత్యం మార్పు పయనాన్ని సూచించిందని వివరించారు. పిడికెడు మందితో ప్రారంభమైన డీకే ఫౌండేషన్ నేడు ఎన్నో కార్యక్రమాలకు వేదిక అయిందన్నారు. ప్రభుత్వమే దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు.ఆస్నాల విమల మాట్లడుతూ... చిన్నతనం నుంచే రేణుక చైతన్యవంతురాలని, ఉద్యమాల పట్ల ఆకర్షితురాలని, ఆమె రచనలు స్త్రీ జీవితంలోని సున్నితమైన అనుభవాలను ప్రతిబింబించాయని పేర్కొంది.

జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో సమసమాజం సాధ్యమవ్వాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థను ఎదుర్కోవాలని, ప్రజా పోరాటాల ద్వారానే మార్పు సాధ్యమని సూచించారు. రాబోయే ఫాసిసజాన్ని ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. గోరేటి అరుణ మాట్లాడుతూ.. మిడ్కో కథలు మధ్యతరగతి మహిళల జీవిత అనుభవాలను ప్రతిబింబించాయని, మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని వివరించారు. ఆమె రచనలలోని "వ్యక్తిత్వం" కథ స్త్రీ జీవితంలోని సంఘర్షణలను స్పష్టంగా చూపించిందని తెలిపారు.

మిడ్కో కాలం కత్తిమీద నడిచిన సాహిత్యయోధురాలని పేర్కొన్నారు. 'అమ్మ కోసం', 'గంగి', 'మెట్ల మీద కథలు' వంటి కథల్లో మహిళా బాధలు, విప్లవ విశ్వాసం ప్రతిఫలించాయని శాఖమూరి రవి చెప్పారు.సీపీఐ(ఎంఎల్) నాయకుడు అప్పారావు మిడ్కో పేరు కడవెండి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమష్టిగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.దొడ్డి కొమరయ్య ఫౌండేషన్ సలహాదారుడు నరసింహులు వలస కూలీలపై మిడ్కో చేసిన అధ్యయనం "విముక్తి బాటలో" సామాజిక పరిశోధనలో ప్రత్యేక స్థానం కలిగించిందని అన్నారు. 1947 నుంచి ఆదివాసీలు తమ భూములను కోల్పోతూ వచ్చిన పరిస్థితిని ఆమె సాహిత్యం ప్రతిబింబించిందని వివరించారు. ఈ కార్యక్రమం లో మిడ్కోఅభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ



మైలార్ దేవుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కలు వేస్తున్న రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ లలితా దేవీ



మైలార్ దేవుపల్లి లో పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



హైదర్ గూడ లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ ఎం సంగీత

**బుద్వేల్, అక్టోబరు 12 (నమస్తే ఉదయం)**

: పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృ షి చేయాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ లలితాదేవి అన్నారు. రాజేం ద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధివారం ఆమె చిన్నారులకు పోలియో చుక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలకు అం గవైకల్యం సంభవించకుండ ప్రభుత్వం ప్రతియేట రెండు విడతలు పోలియో చుక్కలు వేస్తుం దన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. సర్కిల్ పరిధిలోని వివిధ బస్తీలలో జరిగిన పల్స్పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు చిన్నారులకు పోలియో చుక్కలను పంపిణీ చేశారు.



రాజేంద్రనగర్ లో పోలియో చుక్కలు వేస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్




చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి


## గౌడ సంఘం రాష్ట్ర నాయకులు టి ప్రేమ్ దాస్ గౌడ్

# మనుమడు, మనుమరాళ్లకు పట్టు వస్త్రాలంకరణ

**చిన్నారులను ఆశీర్వదించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ , పలువురు ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘాల నాయకులు ... శ్రీ దుర్గా కన్వెన్షన్‌లో ఘనంగా పట్టు వస్త్రాలంకరణ**




చిన్నారులను ఆశీర్వదిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



చిన్నారుల పుట్టు పంచె, పుట్టు చీరల వస్త్రాదారణలో తాత టి ప్రేమ్ దాస్ గౌడ్

రాజేంద్రనగర్, అక్టోబరు 12 (నమస్తే ఉదయం) : గౌడ సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్, శ్రీ దుర్గా కన్వెన్షన్ అధినేత టీ ప్రేమ్ దాస్ గౌడ్, సుజాత ల కుమారుడు టి శ్రీధర్ గౌడ్, శ్వేత ల కుమారుడు శ్రీయాన్ గౌడ్ , కుమార్తెలు సమీక్ష శరణ్య ల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం మైలార్ దేవుపల్లి లోని శ్రీ దుర్గా కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకల లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలంకరణ వేడుకలో టి ప్రేమ్ దాస్ గౌడ్ కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గౌడ సంఘం ప్రతినిధులు, పాత్రికేయులు చిన్నారులను కలిసి ఆశీర్వదించారు. చిన్నారులను ఆశీర్వదించిన వారిలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పి హరిచరణ్ గౌడ్, ఎం కాశీ విశ్వనాథ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కు చెందిన కె శ్రీనివాస్ గౌడ్, పి సుధాకర్ గౌడ్, కె రఘు గౌడ్, బి వేణు గోపాల్ గౌడ్, జి అర్జున్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు వై శ్రీధర్, వెంకటేష్ గౌడ్, ఎం సురేందర్ రెడ్డి, ఎ మాధవ్ రెడ్డి, పాత్రికేయులు ఎ భీమయ్య, ఎం దామోదర్ రెడ్డి, ఎం ప్రేమ్ రాజ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులను ఆశీర్వదిస్తున్న నాయకులు



చిన్నారులను ఆశీర్వదిస్తున్న నాయకులు

## రాందేవ్ రావ్ హాస్పిటల్‌లో ఉచిత మేనోపాస్ మెగా శిబిరం

**కూకట్‌పల్లి, అక్టోబర్ 12 (నమస్తే ఉదయం)**



కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల రాందేవ్ రావ్ హాస్పిటల్ లో ప్రపంచ మేనోపాస్ దినోత్సవ సందర్భంగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉచిత మేనోపాస్ మెగా క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు ను నేషన్స్ బెన్ఫిట్స్ హెచ్‌ఆర్ వైస్ ప్రెసిడెంట్ పత్తికొండ విజయ స్పాన్సర్ చేసారు. ఈ మెగా క్యాంపు డాక్టర్ ఛాయాదేవి (హెచ్ఓడి, ఓబిజి) ఆధ్వర్యంలో జరిగిన మెగా క్యాంపు లక్ష్మి కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ పత్తికొండ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం గా ఉంటే, కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. డాక్టర్ ఛాయా దేవి మాట్లాడుతూ నేషన్స్ బెనిఫిటిస్ వారికీ ధన్యవాదములు తెలిపారు. మరో ముఖ్య అతిథి రోజా రంగా రావు హాజరై మాట్లాడుతూ ఉమెన్స్ ఎంపవర్మెంట్ కోసం గా హాస్పిటల్ చేస్తున్న సేవలను కొనియాడారు. హాస్పిటల్ ఎండీ, డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సమాజం ఆరోగ్యం గా ఉండాలంటే ప్రతి స్త్రీ మేనోపాస్ గురించి అవగాహన, క్యాంపు నిర్వహించాలని అన్నారు. నేషన్స్ బెనిఫిట్స్ వారు రాందేవ్రావు ఆసుపత్రి కి రూ. 5,00,000 లక్షల విరాళాన్ని అందించారు. ఈ క్యాంపు లో ఫ్రెండ్స్ అఫ్ రాందేవ్ ఐటీ ప్రొఫెషన్ నేలపాలి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని యోగ, ఫిజిఓథెరపీ విభాగాన్ని ప్రారంభించారు. ఈ క్యాంపు ను 200 మందికి ఉపయోగించుకున్నారు. ముగింపు కార్యక్రమం లో ప్రముఖ వ్యాపారావేత్త సతీమణి సుజాత సూర్య రాజు పాల్గొని మేనోపాస్ మీద అవగాహనా సమాజానికి, స్త్రీలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం చేసినందుకు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో కుముదీని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ అర్చన మొరే పాల్గొన్నారు.



కాలనీ అసోసియేషన్ ప్రతినిధులకు విరాళ చెక్కు అందజేస్తున్న దాత నీరుడుశేఖర్

## కాలనీలు అభివృద్ధికి సమిష్టి కృషితో ముందుకు సాగాలి

**బిజెపి సీనియర్ నేత నీరుడు శేఖర్ ముదిరాజ్**

**అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి..**

బండ్లగూడ,అక్టోబర్12(నమస్తే ఉదయం)కాలనీ అభివృద్ధి కోసం కాలనీ ప్రతినిధులు సమిష్టి కృషితో ముందుకు తాగాలని కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ బండ్లగూడ కార్పొరేషన్ బిజెపి సీనియర్ నాయకుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ వెల్లడించారు. ఆదివారం కిస్మత్పూర్ శ్రీకృష్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ ను కలిసి కమిటీ హాల్ నిర్మాణం కోసం సహకరించాలని కోరారు. అందుకు ఆయన స్పందించి కమిటీ హాల్ నిర్మాణం కోసం లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని నిరుడు శేఖర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. భద్రత కోసం కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాలనీలో పచ్చదనాన్ని పెంపొందించాలని,అలాగే భూగర్భ జలాలను ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు నేరడు శేఖర్ ముదిరాజ్,కు కృతజ్ఞతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బాబురావు, ఉపాధ్యక్షులు లింగరాజు,గోవింద్,కృష్ణరావు, కోశాధికారి రామకృష్ణ సభ్యులు వెంకటేశ్వర్లు,రమేష్ గౌడ్,జి. రమేష్,దాల్ నాయుడు,చంద్రశేఖర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## పోలియో రహిత సమాజం కోసం భాగస్వాములు కావాలి:


**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 12(నమస్తే ఉదయం)**

పోలియో రహిత సమాజం కోసం భాగస్వాములు కావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లలోపు పిల్లలందరికీ వారి తల్లి దండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం వహించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, హెచ్ ఈ ఓ కేశవ్, సిస్టర్ చంద్రకళ, రావుల భాస్కర్, బుచ్చి రెడ్డి, బబ్లూ, మజర్ , రమేష్ రెడ్డి ఏన్ను శంకర్ రెడ్డి, అంగన్వాడీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈసా కాలువపై ఉన్న మొండికత్వ వద్ద నీళ్లలో ఇద్దరు యువకుల గల్లంతు



రేయాన్



సోహెల్

బుద్వేల్, అక్టోబరు 12 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ గోల్డెన్ హైట్స్ కాలనీ సమీపం నుంచి పారుతున్న ఈసా కాలువ పై ఉన్న మొండి కత్వ వద్ద ఆదివారం మద్యాహ్నం ఈత కోసం వెళ్లిన ఇద్దరు యువకులు గల్లంతైనారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. సులేమాన్ నగర్ కు చెందిన ఆరుగురు యువకులు ఆదివారం మద్యాహ్నం 5:30 గంటల సమయంలో ఈత కోసం మొండికత్వ వద్దకు వెళ్లారు. హిమాయత్సాగర్ జలాశయం గేట్లు తెరవడంతో ఈసా కాలువ గత కొన్ని రోజులుగా పారుతుంది. గోల్డెన్ హైట్స్ కాలనీ సమీపంలోని జనచైతన్య వెంచర్ ను ఆనుకుని ఉన్న ఈసా కాలువ పై ఆవతలికి ఇవతలికి దాటడానికి అనకట్ట ఉంది. దాని మొండి కత్వ అని పిలుస్తారు. మొండి కత్వ వద్ద పారుతున్న నీటిని చూడటానికి యువకులు వస్తుంటారు. అందులో బాగంగానే సులేమాన్ నగర్ కు చెందిన 10వ తరగతి చదువుతున్న ఆరుగురు చిన్నారులు మొండికత్వ వద్దకు వచ్చారు. ఈతకోసం నీళ్లలోకి దిగగా నీటి లో ఇద్దరు యువకులు మహ్మద్ రిజ్వాన్(16), సోహెల్ (16)లు గల్లంతైనారు. భయపడిన మిగతా నలుగురు పిల్లలు అక్కడి నుంచి పారిపోయారు. కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలువడంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు. ఇరువురి మృతదేహాలను వెలుపలికి తీశారు



బాబురావు ను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## రాజేంద్రనగర్ మండల ట్రాస్మా అధ్యక్షునిగా నియమితులైన అవునూరి బాబురావు కు సన్మానం

బుద్వేల్ అక్టోబరు 12 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ మండల ప్రైవేటు పాఠశాలల విద్యా సంస్థల సంఘం (ట్రాస్మా) అధ్యక్షునిగా నియమితులైన అవునూరి బాబురావు ను ఆదివారం సాయంత్రం వెంకటేశ్వర కాలనీ లోని ఎన్ హెచ్ కాన్సెప్ట్ స్కూల్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతురాజు యాదయ్య మాదిగ, ననాగారి రాంచం దర్ మాదిగ, లింగని క్రిష్ణ మాదిగ, జె.శ్రీనివాస్, సీహెచ్ మణ్యం, బి.ఆనిల్, కథల్ వెంకటరమణ, పి.రామారావు, ఆదిమూల చంద్రశేఖర్, రాజు, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.



మూల శ్రీనివాస్ గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

## దివంగత శ్రీనివాస్ గౌడ్‌కు ఘనంగా నివాళులు

బుద్వేల్, అక్టోబరు 12 (నమస్తే ఉదయం) : బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, బుద్వేల్ నివాసి దివంగత మూల శ్రీనివాస్ గౌడ్ వర్ధంతి ని ఆదివారం బుద్వేల్ లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కోసం శ్రీనివాస్ గౌడ్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీదర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానంద్, డి.సత్యనారాయణ ముదిరాజ్, పసుపుల సందీప్ ముదిరాజ్, బండారి బాలక్రిష్ణ, ఎస్ విఠల్, రాఘవేంద్రచారి, పి.సురేందర్, బి.కుమార్, చంద్రమౌళిగౌడ్, రాందేవ్ రెడ్డి , వీరాచారి, విజయ్. ఈ వేణుగోపాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733